విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండాలి



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు స్పేస్ సైన్స్ టెక్నాలజీ నిపుణులు డా. కె సంజీవ్ కుమార్ విద్యార్థులలో సృజనాత్మకత, శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలపై ఆసక్తి పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాల ద్వారా నేర్చుకునే అనుభవాన్ని కల్పించడం సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు ప్రేరణ ఇస్తాయని అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

రసులాబాద్ గ్రామపంచాయతీ లో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామను నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. కొమరవెల్లి మండలం, రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనుష స్వామి గౌడ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే ప్రయత్నంలో భాగంగా శుక్రవారం రోజున,గ్రామపంచాయతీలో స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్,మాట్లాడుతూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేయాలని గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని హోటల్స్ లో ప్లాస్టిక్ గ్లాసులు వాడకుండా సీసం లేదా స్టీలు గ్లాసులు వినియోగించాలని మరియు గ్రామంలో కూడా అందరి సహకారంతో వివిధ శుభకార్యాలకు స్టీల్ బ్యాంకును ఏర్పాటు కు గ్రామ యువకులు,మహిళలు మరియు ప్రజలందరి సహకారం ఉండాలని అందరూ ప్రయత్నం చేయాలని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్,మాజీ సర్పంచ్ స్వామి గౌడ్,పంచాయతీ కార్యదర్శి భాను,నరసయ్య,వార్డు సభ్యులు దుంబాల శ్రీకాంత్,అనే పోయిన మల్లేశం,ఎండి.బోధర్,చింతల పరశు రాములు,పచ్చిమడ్ల రాధిక,గ్రామ ప్రజలు,గ్రామ సిబ్బంది,పాల్గొన్నారు.

ప్రయాణికులకు రక్షణగా ఎర్రజెండా
జాతీయ రహదారి బ్రిడ్జి పగుళ్లపై ఎర్రజెండా ఏర్పాటు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా,కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల వద్ద జాతీయ రహదారి బ్రిడ్జిపై ప్రమాదకరంగా ఏర్పడిన పగుళ్లు ఏర్పడ్డాయి.వాహనదారుల రక్షణ కోసం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్ పగుళ్ల వద్ద ఎర్రజెండా పాతి హెచ్చరిక దిక్సూచిగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్లే పగుళ్లు ఏర్పడ్డాయని ఆరోపించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్,ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని,తక్షణమే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు.

చేగుంటలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ
కొందరిలో ఆనందం.. మరికొందరిలో నిరాశ!



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన చేగుంట నవంబర్ 06: చేగుంట పట్టణ కేంద్రం లోని రైతు వేదికలోఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ స్రవంతి,తాసిల్దార్ బాల లక్ష్మి ,మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు ఆధ్వర్యంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో రోజులుగా సొంతింటి కల నెరవేరాలని ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో ఇళ్లు పొందిన వారు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.అయితే ఇళ్ల కేటాయింపులో తమకు అవకాశం దక్కలేదని కొందరు అర్హులు నిరాశ వ్యక్తం చేసారు,దీంతో పంపిణీ కార్యక్రమం కొందరి కుటుంబాల్లో సంతోషాన్ని నింపగా, మరికొందరిలో అసంతృప్తికి కారణమైంది.అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని, ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించి మిగిలిన అర్హులకు కూడా న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఇల్లు లభించిన వారి కల సాకారమైన వేళ.. ఇల్లు రాని వారి ఆశలు ఎప్పుడు నెరవేరుతాయో వేచి చూడాల్సిందే.అక్బరు 15 ఏళ్ల కల సాకారం.. చౌదరి నర్సిములుకు తప్పని నిరాశ!చేగుంట కు పట్టణ నికి చెందిన వికలాంగుడు అక్బర్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్ ఇల్లు దక్కడంతో గత 15 సంవత్సరాల నిరీక్షణకు తెరపడింది. సొంతింటి కల నెరవేరడంతో అక్బర్ కుటుంబ ఆనందం వ్యక్తం చేశారు.చౌదరి నర్సిములు ఆటో నడుపుకుంటూ గత 20 సంవత్సరాలుగా ఇల్లు లేక చేగుంట పట్టణ కేంద్రం లో ఐదు వెల కిరాయి కట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్నప్పటికీ, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు జాబితాలో ఆయనకు చోటు దక్కలేదు. దీంతో ఆయన నిరాశకు గురయ్యారు.85 మందికి ఇళ్ల పంపిణీ జరగడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, అర్హులైన నిరుపేదలకు కూడా న్యాయం జరగాలని స్థానికులు కోరుతున్నారు. 20 ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న చౌదరి నర్సిములు వంటి వారికి ప్రభుత్వం ఎప్పుడు న్యాయం చేస్తుందనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమం లో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,తూప్రాన్ ఆర్డిఓ భాగయ్య,జిల్లా హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ చిన్న రెడ్డి, మార్కెట్ కమిటీ తాడేం వెంగళ్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు నల్లవెల్లి రామ్ రెడ్డి కి ఘన నివాళి



డి శీ డి (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) నల్లగొండ జిల్లా డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రజా కళాకారుడు నల్లవెల్లి రామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా ఆయన స్వగ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... కళ కళ కోసం కాదని... కళ కాసుల కోసం కాదని... కళ ప్రజల కోసమని నమ్మి సమాజ చైతన్యానికి కళలే ఆయుధం అని భావించి తన యావత్ జీవితాన్ని కళా రంగానికి అంకితం చేసి ప్రజా ఉద్యమాలలో ముందుండి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించిన ధన్యజీవి రామ్ రెడ్డి అని ఆయన కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కళారూపాల ద్వారా ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాల బాట పట్టించి ప్రభుత్వాన్ని నిగ్గదీసి వ్యతిరేక విధానాల పట్ల పాలకులు అవలశీబిస్తున్న విధానాలను తిప్పికొడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారదుల్లా కళాకారులను తయారు చేసిన ఘనత రామ్ రెడ్డి ది అని ఆయన అన్నారు ఆయన వెంట గీత పరివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ కోటయ్య, నల్లగొండ జిల్లా సిపిఐ కకౌన్సిల్ సభ్యులు బి వెంకటరమణ అంజాచారి రుక్మారెడ్డి చీ దామోదర్ రెడ్డి ఉన్నారు

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) నేరేడుచర్ల మండలం లో నేరేడుచర్ల పట్టణ నాయీ బ్రాహ్మణులు ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి ని ఘనంగా నిర్వహించారు అనంతరం పండ్లు పలహారం పంపిణీ చేశారు మరియు నాయి బ్రాహ్మణులు నాయకులు పలువురు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులదేవత ధన్వంతరి నాయి బ్రాహ్మణ యొక్క భారతదేశంలో మొట్టమొదటి ఆయుర్వేదిక వైద్యాన్ని పరిచయం చేసి వైద్య నారాయణ గా భారత దేశ ప్రజలు ఆయుర్వేదిక అందించారు పేరు పొందిని నాయి బ్రాహ్మణుడు మొదటి సర్జన్ గా పేరు పొందినాడు ఆధునిక యుగంలో ప్రజల యొక్క ఆరోగ్యానికి ఆధునిక యుగంలో ఇప్పుడున్న వైద్య విధానానికి ముందుటనే నాయి బ్రాహ్మణులు ఆయుర్వేదికం గా మూలపురుషులుగా భారతదేశానికి వైద్యాన్ని అందించారు ధన్వంతరి ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమానికి నాయీ బ్రాహ్మణ పట్టణ అధ్యక్షుడు కాపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జంపాల శ్రవణ్, ఉపాధ్యక్షుడు రసమల్ల కృష్ణ గౌరవ అధ్యక్షులు మెగరాల సత్యనారాయణ, పయ్యావుల వెంకన్న, ఉపాధ్యక్షుడు తిరుమలగిరి నాగయ్య , నియోజకవర్గ యూత్ లీడర్ మిడిసిన మెట్ల సతీష్, సమ్మెట వెంకన్న, రాంప్రసాద్, కార్తీక్, వెంకన్న ఉపేందర్ ,వెంకన్న కృష్ణ వీరబాబు మోగరాలఉదయ్, నాగయ్య వెంకన్న.మిడిసిన మెట్ల నాగరాజు నరేష్ ,రాజేష్,తదితరులు పాల్గొన్నారు

వర్షాలకు నేలకొరిగిన వరి పంటకు....
రైతుకు ఆర్థిక సాయం అందించిన చలసాని రాజీవ్



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక) నేరేడుచర్ల పట్టణ పరిధిలోని నర్సయ్యగూడెంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరి పంట నేలకొరిగి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. నర్సయ్యగూడెంకు చెందిన రైతు నన్నెవంగ రామలింగయ్య సాగు చేసిన ఎకరం వరి పంట పూర్తిగా నేలకొరగడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు చలసాని రాజీవ్ వెంటనే పంట పొలాన్ని సందర్శించి,వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు.నష్టపోయిన రైతు రామలింగానికి తన వంతు సహాయంగా రూ. 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో రైతుకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన చలసాని రాజీవ్ ని స్థానికులు అభినందించారు.రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

అక్బర్ పేట్ భూంపల్లి ,మండలంలో ఆల్మస్ పూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన
దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,దుబ్బాక నియోజకవర్గం :దుబ్బాక నియోజకవర్గం. అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని ఆల్మస్ పూర్, జంగపల్లి, విరారెడ్డిపల్లి, ఖాజీపూర్, చిట్టాపూర్ , గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని,ధాన్యం తూకం,కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని తెలిపారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ సంచులు,తూకం యంత్రాలు,ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని,కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర,కొనుగోలు విధానంపై అవగాహన కల్పిస్తూ,రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్బర్పేట్ భూంపల్లి మండల రెవెన్యూ అధికారి. బాలరాజు.మరియు గ్రామ సర్పంచ్ మీరపురం పద్మమల్లేశం వార్డ్ మెంబర్స్ బి దుర్గవ్వ. పి పద్మ. బి కనకయ్య. వి నర్సింహారెడ్డి. యం నర్సిములు. పంచాయతీ కార్యదర్శి కీర్తన.సి సి రాజు. సిఏ సంధ్యరాణి. వ్యవసాయ శాఖ గ్రామ అధికారి శ్యామ్. మరియు జంగపల్లి సర్పంచ్ లావణ్య నర్సింహారెడ్డి. వీరారెడ్డిపల్లి బాలమల్లేశంగౌడ్. ఖాజీపూర్ భాగ్యలక్ష్మి చిరంజీవి.బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పంజలా కవిత శ్రీనివాసగౌడ్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి. మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు సంబంధిత ప్రజాప్రతినిధులు, ఏపీఎం లు,సీసీ లు, సీఏ లు,బి ఆర్ యస్ పార్టీ నాయకులు,వ్యవసాయ శాఖ అధికారులు, ఐకేపీ సిబ్బంది,అధిక సంఖ్యలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.